మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

బుధవారం WEDNESDAY 9.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 304 || వెల (Price) రూ.6.50


నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

ద్వాదశి

బుధవారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-31. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి రాత్రి 10-56 వరకు. నక్షత్రం: మఖ ఉదయం 9-57 వరకు, తదుపరి పూర్వఫల్గుణి. వర్జ్యం: సాయంత్రం 6-42 నుంచి రాత్రి 8-27 వరకు. రాహు కాలం: పగలు 12-17 నుంచి పగలు 1-50 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-52 నుంచి పగలు 12-42 వరకు. అమృతకాలం: ఉదయం 7-20 నుంచి ఉదయం 9-04 వరకు, పునర్ అమృతకాలం: తెల్లవారుజామున 5-21 నుంచి మర్నాడు ఉదయం 7-02 వరకు.



"రాష్ట్రం ఎక్కడబోతేంది?.. ప్రజలేమయితేంది? తమ స్వార్థ రాజకీయ అధికారమే పరమావధిగా పని చేసే కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిండ్రు. ఎంతో జాగ్రత్తగా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబెడితే దాన్ని నిలుపుకోవడం చేతగాక, ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక ప్రతిష్టను దిగజార్చిండ్రు.

- శనివారం నిర్వహించిన పార్టీ నేతల సమావేశంలో కేసీఆర్

# వృద్ధి రేటుకు కాంగ్రెస్ కాటు

## రేవంత్ పాలనలో ఆర్థికం అతలాకుతలం

### కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను ధ్వంసం చేసిన సర్కార్

ఇది దుర్గతి





జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నా



- 2025 మార్చిలో సున్నా శాతం
- ప్రభుత్వ వైఫల్యానికి ఇది నిదర్శనం
- అనాలోచిత నిర్ణయాలతోనే ఈ దుస్థితి
- రైతుభరోసా సాయం అందించకపోవడంతో గ్రామాల్లో కొనుగోలు శక్తి తగ్గింది

మాజీ మంత్రి హరీశ్‌రావు › 2

- జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో అట్టడుగున తెలంగాణ
- అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల కంటే ఘోరం
- 15 నెలల కాంగ్రెస్ పాలనలో పడిపోయిన గ్రోత్ రేటు
- కేంద్ర ప్రభుత్వ ఎంవోఎస్‌పీఐ నివేదిక ద్వారా సుస్పష్టం
- తెలంగాణ జీఎస్టీ వృద్ధిరేటు 5.1 శాతమే.. మార్చిలో జీరో
- కేంద్ర జీఎస్టీ వృద్ధిరేటులో సగానికి పడిపోయిన తెలంగాణ
- రవాణాలో తగ్గిన రాబడి.. 1,203 కోట్లు తగ్గిన వసూళ్లు

**ఇంతలో ఎంత తేడా? ఎట్లుండె తెలంగాణ.. ఎట్లయిపాయే??**

పదకొండేండ్ల కింద ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయినప్పుడు తెలంగాణ ఆర్థికంగా బలహీనంగా ఉండేది. తెలంగాణలో సమ్మిళితాభివృద్ధే లక్ష్యంగా అప్పటి సీఎం కేసీఆర్ పదేండ్లు శ్రమించి రాష్ట్రానికి బలమైన ఆర్థిక పునాదులు వేశారు. ఆర్థికంగా పసికూనగా ఉన్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టారు. దాని ఫలితంగానే జీఎస్డీపీ, తలసరి ఆదాయం, జీఎస్టీ వసూళ్లు, రవాణా రాబడిలో దేశంలోనే రాష్ట్రం టాప్ ర్యాంకులో నిలిచింది. ఎవరో శాపం పెట్టినట్టు.. అన్ని ఆర్థిక సూచీల్లో తెలంగాణ అధఃపాతాళానికి దిగజారింది. జీఎస్డీపీ, తలసరి ఆదాయం, జీఎస్టీ వసూళ్లు, రవాణా రాబడి ఇలా ఏ అంశాన్ని విశ్లేషించినా రాష్ట్రం ఇప్పుడు పేలవమైన ప్రదర్శననే కనబర్చింది. కాంగ్రెస్ వచ్చిన 15 నెలల్లోనే తెలంగాణ ఆర్థికం అధోగతి పాలైంది. › 2

**3** — 2023-24 కేసీఆర్ హయాంలో జీఎస్డీపీ వృద్ధిరేటులో తెలంగాణ ర్యాంక్

**14** — 2024-25 రేవంత్ ప్రభుత్వంలో జీఎస్డీపీ వృద్ధిరేటులో తెలంగాణ ర్యాంక్

**15 నెలల్లో జీఎస్డీపీ వృద్ధిరేటు పతనం.. 11 ర్యాంకులు**

**1** — 2023-24 కేసీఆర్ హయాంలో తలసరి వృద్ధిరేటులో ర్యాంక్

**11** — 2024-25 రేవంత్ ప్రభుత్వంలో తలసరి వృద్ధిరేటులో ర్యాంక్

**15 నెలల్లో తలసరి వృద్ధిరేటులో పతనం ..10 ర్యాంకులు**

ఇది ప్రగతి





# కేసీఆర్ సంకల్పం కిటెక్స్ సాకారం

## ఒక్క కంపెనీలోనే 25 వేల ఉద్యోగాలు

- బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణలో కిటెక్స్ కంపెనీ ఏర్పాటుకు అంకురార్పణ
- ఉద్యోగాల భర్తీకి తాజాగా నోటిఫికేషన్
- కేటీఆర్ చొరవతో కేరళ నుంచి రాష్ట్రానికి.. ఒక్కొక్కటిగా ఫలితాలనిస్తున్న కంపెనీలు

KITEX®

హైదరాబాద్, ఏప్రిల్ 8(నమస్తే తెలంగాణ)/ గీసుగొండ: నాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ దార్శనికత ఇప్పుడూ ఫలితాలను ఇస్తున్నది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా నాటి కేటీఆర్ చొరవ నేడు తెలంగాణ సమాజానికి ఉపాధి బాటను పరుస్తున్నది. బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటైన ఓ పరిశ్రమ ఇప్పుడు ప్రారంభానికి సిద్ధమై పెద్ద ఎత్తున ఉద్యోగాలను సృష్టించింది. ఏకంగా 25 వేల ఉద్యోగాలకు తాజాగా కిటెక్స్ అనే ఆ సంస్థ నోటిఫికేషన్‌ను విడుదల చేయడంతో ఆనాటి కేసీఆర్ కృషి ఫలితాలను ఇస్తున్నదనడానికి ఓ నిదర్శనంగా నిలిచింది. అంతర్జాతీయ దుస్తుల తయారీ సంస్థ అయిన కిటెక్స్ పరిశ్రమ చైర్మన్, ప్రతినిధులను నాడు కేసీఆర్ ప్రభుత్వం ఒప్పించి వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని మెగా టెక్స్‌టైల్ పార్కులో, రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్‌లో పరిశ్రమల ఏర్పాటుకు చొరవ తీసుకున్నది. వారితో ఆనాడే ఎంవోయూ కుదుర్చుకున్నది. దీంతో అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పరిశ్రమ నిర్మాణానికి భూమిపూజ కూడా చేశారు. గీసుకొండలో కిటెక్స్ కంపెనీ త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతుండడంతో వస్త్ర పరిశ్రమలో మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీర్లతో పాటు వివిధ హోదాల్లో పనిచేయడానికి ఉద్యోగుల నియామకం కోసం కంపెనీ ప్రకటన జారీచేసింది. దీంతో మంగళవారం వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి నిరుద్యోగులు భారీ సంఖ్యలో › 2వ పేజీలో









బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలని జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్‌లో వాల్ రైటింగ్ చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

# చరిత్రలో నిలిచేలా..

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను బ్రహ్మాండంగా నిర్వహిస్తం

- ఎల్కతుర్తిలో 1,200 ఎకరాల్లో చురుగ్గా ఏర్పాట్లు
- 119 నియోజకవర్గాల నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం
- అంచనాకు మించి కార్యకర్తలు, ప్రజలు తరలివస్తరు
- మూడు వేల ఆర్టీసీ బస్సులను బుక్ చేసినం
- ఏడాదంతా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై దృష్టి
- డిజిటల్ రూపంలో సభ్యత్వ నమోదు చేపడుతం
- అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడిని ఎన్నుకుంటం
- చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభను చరిత్రలో నిలిచిపోయేంత బ్రహ్మాండంగా నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తెలిపారు. ఇందుకోసం 1,200 ఎకరాల్లో చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ ఏడాదంతా పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెడతామని వెల్లడించారు. 'ఢిల్లీ పార్టీలను గెలిపిస్తే రాష్ట్రానికి ఒరిగేదేమీ ఉండదు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది ముమ్మాటికీ బీఆర్ఎస్సే' అని పునరుద్ఘాటించారు. మంగళవారం ఆయన › 5వ పేజీలో

# హెచ్‌సీయూ భూముల అమ్మకంలో భారీ స్కాం

- కుంభకోణంలో బీజేపీ ఎంపీ హస్తం
- 48 గంటల్లో అన్నీ బయట పెడుతం
- హెచ్‌సీయూ ఘటనలో కేసులకు బెదరం
- బాధిత విద్యార్థులకు అండగా నిలుస్తం
- రేవంత్ వైఫల్యంతోనే మీనాక్షి సమీక్షలు
- పెట్రో ధరలు పెంచి పేదలపై కేంద్రం భారం
- మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): 'కంచ గచ్చిబౌలి భూముల అమ్మకం ముసుగులో వేల కోట్ల రూపాయల భారీ కుంభకోణానికి తెరలేపారు. ఇందులో బీజేపీకి చెందిన ఒక ఎంపీ హస్తం ఉన్నది. 48 గంటల్లో అన్ని వివరాలు బయటపెడతాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెగెటివ్ పాలసీలతో నెగెటివ్ పాలన సాగిస్తున్నదని, అందుకే జీడీపీ వృద్ధి రేటు తిరోగమనంలో పయనిస్తున్నదని నిప్పులు చెరిగారు. మంగళవారం హైదరాబాద్‌లో కేటీఆర్ మీడియాతో పలు అంశాలపై ముచ్చటించారు. ఆయన ఏమన్నారంటే..

**ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్**

కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం కొట్లాడుతున్న వారిని సర్కారు అపహాస్యం చేస్తున్నదని కేటీఆర్ దుయ్యబట్టారు. వారి పోరాటాన్ని తక్కువచేసి చూపిస్తున్నదని ఆక్షేపించారు. అక్కడి › 3వ పేజీలో





# ఎస్‌బీఐ లేదా! హెచ్‌ఎండీఏ చేదా?

## హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో లోతుకు వెళ్లేకొద్దీ సందేహాలు

- భూ పందేరంలో భాగంగానే భూ విలువ తగ్గింపు
- గతానికి భిన్నంగా లేఅవుట్, వేలానికి కసరత్తు
- టీజీఐఐసీ, హెచ్‌ఎండీఏను వదిలి ఏజెన్సీకి టెండర్లు
- తాకట్టు రుణంలోనూ ప్రైవేటు బ్యాంకులవైపు మొగ్గు
- అనుమతుల్లేకుండానే బుల్డోజర్లతో పనుల నిర్వహణ
- చరిత్రలో తొలిసారిగా టీజీఐఐసీతో రుణం
- తెర వెనుక ముఖ్యనేత సహా ఇద్దరు అమాత్యుల చక్రం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): కంచ గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వెనక అసలేం జరిగింది? ప్రభుత్వ పెద్దలు ఏం చేయాలనుకున్నారు? విద్యార్థుల ఆందోళన.. పచ్చని చెట్లను సర్కారు నిర్దాక్షిణ్యంగా నేలమట్టం చేయడం జాతీయస్థాయిలో అట్టుడికించింది. కానీ అప్పటికే తెరవెనక జరిగిన అనేక పరిణామాలను లోతుగా పరిశీలిస్తే ఈ భూముల అమ్మకం వెనక భారీ ఎత్తుగడలే ఉన్నాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి అంశంలోనూ టీజీఐఐసీతో సర్కారు వేయించిన అడుగులను విశ్లేషిస్తే తామర తంపరలుగా అనుమానాలు › 5వ పేజీలో



హెచ్‌సీయూ నుంచి పోలీసులను వెనక్కి పంపించాలని అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు

## మీనాక్షిపై కక్ష!



- కాంగ్రెస్‌లో హెచ్‌సీయూ భూముల చిచ్చు
- ముఖ్యనేత తీరుపై పార్టీ పరిశీలకురాలి ఆగ్రహం
- ఆమె జోక్యంపై ముఖ్యనేత తీవ్ర అసహనం
- 'ఆదాయానికి' గండి కొట్టడంపై అసంతృప్తి
- పీకల్లోతు ఫ్రస్ట్రేషన్‌తో మీనాక్షిపై చెడుముద్ర!
- అనుకూల పత్రికల్లో మీనాక్షిపై వ్యతిరేక ప్రచారం

› 3


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| | 100 | 177 |
| Retail Rate ₹ 60 | Retail Live Bird kg | Skin Less kg |
| | 122 | 201 |

Conditions Apply

Issued in the interest of consumers










# ఆ రాక్షసులకు ఉరే సరి

- దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసులో హైకోర్టు చరిత్రాత్మక తీర్పు
- ఎన్‌ఐఏ కోర్టు తీర్పును ధ్రువీకరించిన ద్విసభ్య ధర్మాసనం
- ముద్దాయిల క్రిమినల్ అప్పీల్ పిటిషన్లు డిస్మిస్
- ఒకేసారి ఐదుగురికి ఉరి శిక్ష విధించడం ఇదే తొలిసారి

హైదరాబాద్, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల కేసులో ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబరు 13న ఎన్‌ఐఏ కోర్టు వెలువరించిన తీర్పును హైకోర్టు సమర్థించింది. ఐదుగురు దోషులు వేర్వేరుగా దాఖలు చేసుకున్న క్రిమినల్ అప్పీల్ పిటిషన్లను ద్విసభ్య ధర్మాసనం కొట్టేసింది. చట్టప్రకారం కింది కోర్టు ఎవరికైనా ఉరిశిక్ష విధిస్తే, ఆ వ్యక్తులు అప్పీలు చేసినా చేయకపోయినా ఉరిశిక్ష విధింపు తీర్పును హైకోర్టు ధ్రువీకరించాల్సి › 8వ పేజీలో

# పెట్రో గుట్టు.. గ్రోక్ రట్టు!





- మోదీ హయాంలోనే భారీగా పెట్రో వాత
- సుంకాల పేరిట ప్రజలకు కేంద్రం టోకరా
- రూ. 2 ఎక్సైజ్ పెంపుతో కేంద్ర ఖజానాకు ఏడాదికి రూ. 2.85 లక్షల కోట్లు ఆమ్దానీ
- ఏఐ చాట్‌బాట్ గ్రోక్ సంచలన వాస్తవాలు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు నాలుగేండ్ల కనిష్ఠానికి పడిపోయినప్పటికీ.. ఆ ప్రయోజనాలు సామాన్యుడికి దక్కకుండా కేంద్రంలోని బీజేపీ సర్కారు నయోపాయాన్ని పన్నింది. ఈ క్రమంలోనే లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ. 2 ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. పైగా తాజా పెంపుతో వినియోగదారుడిపై ఎలాంటి భారం పడబోదంటూ కథలు చెప్పింది. అయితే, భవిష్యత్తులో అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగితే, ఆ భారం అంతిమంగా వినియోగదారుడిపైనే పడుతుందంటూ ఆర్థిక విశ్లేషకులు చెప్తున్నారు. మోదీ పదకొండేండ్ల పాలనలో పెట్రో వాతతో సామాన్యుడి నడ్డి విరిగిందని మండిపడుతున్నారు. ఇదే విషయమై ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను ప్రశ్నించగా.. గత 11 ఏండ్ల పాలనలో మోదీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుకుంటూ వచ్చిన విధానాన్ని గణాంకాలతో సహా వెల్లడించింది. ప్రశ్న: పెట్రోల్, › 7వ పేజీలో



నల్లగొండ జిల్లా కోదాడ మండలం తిప్పర్తిలో వడ్లు కొనాలని రాస్తారోకో చేస్తున్న రైతులను సముదాయిస్తున్న పోలీసులు

# వడ్లెప్పుడు కొంటరు?

- కొనుగోళ్ల జాప్యంపై రైతుల కన్నెర్ర
- ధాన్యం కొనాలని అన్నదాతల ఆందోళన
- కేంద్రాలు ప్రారంభించినా ప్రభుత్వం ధాన్యం కొనకపోవడంపై మండిపాటు
- సూర్యాపేట, నల్లగొండలో రాస్తారోకో
- తరుగుపై నిజామాబాద్‌లో నిరసనలు

కోదాడ రూరల్/తిప్పర్తి/కోటగిరి/భీమ్‌గల్, ఏప్రిల్ 8 : ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కారు. కేంద్రాలు ప్రారంభించినా కొనుగోళ్లు చేపట్టకపోవడంతో సూర్యాపేట, నల్లగొండ, నిజామాబాద్ జిల్లాల్లో మంగళవారం › 10వ పేజీలో